# జగనన్న విదేశీ విద్యా దీవెనతో విద్యార్థుల కల సాకారం



### : జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం ద్వారా సహకారం

**కర్నూలు, డిసెంబరు, 20 ప్రభాతవార్త :** విదేశాల్లో విద్యను అభ్యసించాలన్న ఆశయం ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడి అర్హత ఉన్న విద్యార్థులకు చేయూత ఇవ్వాలనే ధృడ సంకల్పంతో జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా ఒకరికి, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం ద్వారా జిల్లాలోని ముగ్గురు అభ్యర్థులను కలుపుకొని మొత్తం రూ.9,00,400/-ల లక్షల చెక్కు అందజేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి జగనన్న విదేశీ విద్యా దీవెన మరియు జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి నగదు జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విద్యను విదేశాల్లో చదవాలనే కోరిక ఉన్నప్పటికీ ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వడంతో పాటు విద్యార్థుల కోరిక నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా చేయూతను అందజేయడం జరుగుతుందన్నారు. అందుకు గాను విదేశాలలోని ఉత్తమ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు మిగిలిన వారికి గరిష్టంగా రూ.1 కోటి వరకు వంద శాతం ట్యూషన్ ఫీజు రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా 100 నుంచి 200 వరకు ర్యాంకులు పొంది వివిధ యూనివర్శిటీలలో ఎంపికైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు 100 శాతం ట్యూషన్ ఫీజు గరిష్టంగా రూ.75 లక్షల వరకు ఇంకా మిగిలిన విద్యార్థులకు గరిష్టంగా రూ.50 లక్షలు/ట్యూషన్ ఫీజులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడమే కాక విదేశాలకు వెళ్లే విద్యార్థులు వారు ఎంచుకున్న కోర్సు పూర్తి చేసుకునేలా 4 వాయిదాల్లో స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థులు ఈ విదేశీ విద్యా దీవెనకు ఆన్‌లైన్‌లో 2లో


# కర్నూలు । నంద్యాల వార్త

21 డిసెంబర్ , 2023 గురువారం పేజీలు 4


## మంత్రిని అడ్డుకున్న.. అంగన్‌వాడీ కార్యకర్తలు

**పత్తికొండ, డిసెంబర్20, ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అడ్డుకున్నారు. బుధవారం పత్తికొండ పట్టణంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి మంత్రి హాజరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు మంత్రి బుగ్గనను అడ్డుకుని తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్‌వాడీలకు మంత్రి అసంపూర్ణంగా సమాధానం ఇచ్చారు. ఇది కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి ఉందని కేవలం రాష్ట్ర ప్రభుత్వంతో కాదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు మేం ముందుకు వెళ్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కాంతమ్మ, పద్మజ, శోభ, సీఐటీయు నాయకులు ,అంగన్‌వాడీ కార్యకర్తలు, టీడీపీ నాయకులు, ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వణికిస్తున్న.. చలి

- వృద్ధులకు, పిల్లలకు తప్పని అవస్థలు..
- మళ్లీ భయపెడుతున్న కరోనా మహమ్మారి..
- బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం..
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య నిపుణులు..

**"బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా పక్క రాష్ట్రమైన తమిళనాడుల అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి..ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో చలుగాలులు పెరగడంతో మనకు కూడా తుఫాన్ ముప్పు తప్పదనే వాతావారణ శాఖ మాట వినిపిస్తోంది.. ఇప్పుడే చలి ఈ విధంగా ఉంటే వరుసగా ఐదారు రోజుల పాటు వర్షాలు పడితే ఇక ఎలా ఉంటుందోనన్న ఆందోళన ప్రజల్లో ఏర్పడుతోంది.. ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో కరోనా కేసులు వెలుగు చూడడం, మన రాష్ట్రం నుంచి ఎక్కువ శాతం మంది అయ్యప్ప దీక్షలు తీసుకుని శబరిమలైకు వెళ్లి వస్తుండడం.. ముస్ముందు పరిస్థితులు ఎలా ఉంటాయోనన్న ఆందోళన అందరిలోనూ తెలియకుండేనే ఏర్పడుతోంది"..**

**కోసిగి, ప్రభాతవార్త :**

వాతావరణ శాఖ ఏపికి మరోసారి ఆరెంజ్ అలర్టు జారీ చేసింది.. నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, సముద్రం నుంచి తమిళనాడుతో పాటు పరిసర ప్రాంతాలపైకి తూర్పు గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.. ఈ గాలుల ప్రభావంతో దక్షిణ కోస్తా రాయలసీమలో భారీ వర్షాలకు కారణమవుతోందని అమరావతి వాతావరణశాఖ అధికారులు తెలుపుతున్నారు.. ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుందని, మరో 24 గంటల్లో నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, గుంటూరు, ప్రకాశం, తిరుపతి, కడప, కర్నూలు జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని వివరిస్తున్నారు.. మరోవైపు పొరుగు రాష్ట్రం తమిళనాడును అతి భారీ వర్షాలు ముంచుతున్నాయి..

• వివరాలు 2లో





## మంచిచేసే మాపై.. పాస్టర్ల దీవెనలు ఉండాలి

**- టీజీ భరత్**



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 20, ప్రభాతవార్తః** మంచిచేసే తమపై పాస్టర్ల దీవెనలు ఎప్పుడు ఉండాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్యఇన్‌లో పరిణయ హాల్‌లో పాస్టర్లతో క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీసు కార్యక్రమం టీజీ భరత్ నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్లు వారి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్‌చేసి అనంతరం కొవ్వుత్తులు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కులాలకు అతీతంగా సంతోషంగా జరుపుకునే పండుగలలో ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు ఈనెల మొత్తం పండుగ వాతావరణం ఉంటుందన్నారు. ఎప్పుడు దైవప్రార్థనలో ఉంటున్న పాస్టర్ల దీవెనలు తమపై ఉండాలని ఆయన కోరుకుంటున్నట్లు చెప్పారు. యేసు చెప్పిన మంచి వ్యాఖ్యాలను తన జీవితంలో పాటిస్తున్నట్లు టీజీ తెలిపారు. అయితే వ్యక్తిగతంగా ఎన్ని సేవా కార్యక్రమాలు చేసినా రాజకీయాల్లో వుంటే ఇంకా అభివృద్ధి పనులతో పాటు సేవా కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకేసేవ చేసేవాళ్ళ ను ప్రజలు ప్రోత్సహించాలన్నారు. ఈకార్య క్రమంలో నగర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ప్రసాదరావు, దైవసేవకులు, హోసన్నమందిరం సేవకులు ఫెడ్డిపాల్, రెవ.కెజి విజయ్‌కుమార్, రెవ.అస్కానాజ్, రెవ. దేవసహాయం, దైవసేవకులు బి ఆనందరావు, కరుణాసాగర్, ఫాదర్ రాజశేఖర్, రెవ.జడ్ యేసురత్నం, నగర క్రిస్టియన్ సెల్ కమిటీ సభ్యులు అంథోని, కిరణ్‌కుమార్, అజయ్‌కుమార్, ప్రకాష్, సహోదరులు రాజ్‌కుమార్, సురేంద్ర, శివ, యేసన్న, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోన్-పత్తికొండ నియోజకవర్గాలను పంచుకున్న.. ఆ రెండు కుటుంబాలు

- కళ్ల ముందు అభివృద్ధి కనపడుతున్న ప్రతిపక్షాల విమర్శలు చేయడం తగదని హితవు పలికిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి...
- రైతుల కళ్లలో ఆనందం చూడడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం
- పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి
- రూ.5.77కోట్లతో నిర్మించిన 30 పడకల సిహెచ్‌సి భవనం ప్రారంభించిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి
- రూ.12కోట్ల రుపాయలతో వెల్దుర్తి నుంచి రామళ్లకోట వరకు డబుల్‌రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి



**వెల్దుర్తి, డిసెంబర్20, ప్రభాతవార్త** డోన్, పత్తికొండ నియోజకవర్గాలకు పంచుకున్న ఆ రెండు కుటుంబాలు అని కోట్ల-కెఇలను ఉద్దేశించి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి చెప్పకనే చెప్పారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి, బొమ్మనరవిరెడ్డి ,వైద్యశాఖ అధికారులు పూలబోకెలు అందించి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా రూ.5.77కోట్లతో నూతనంగానిర్మించిన 30 పడకల సిహెచ్‌సి భవనంను, రూ.12కోట్ల రుపాయలతో వెల్దుర్తి నుంచి రామళ్లకోట వరకు డబుల్‌రోడ్డును రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవిలు ,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, జడీ ్ర చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీరాములు, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం పాతబస్టాండ్‌లో ఏర్పాటుచేసిన సభాస్థలి వద్దకు చేరుకొని ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు.

**-రైతుల కళ్లలో ఆనందం చూడడమే వైకాపా జగనన్న ప్రభుత్వ లక్ష్యం-పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి..**

ముందుగా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం, రెవెన్యూ మంత్రిగా ఉన్నను ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక సిఎం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న), రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందామన్నారు. గత ప్రభుత్వంలో కొందరికే సంక్షేమపథకాలు అందేవని, నేడు జగనన్న ప్రభుత్వంలో సచివాలయం.. వాలంటరీ వ్యవస్థ.. ద్వార పార్టీలు, కులమతాలు చూడకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వారి ఇంటి వద్దనే అందిస్తున్నామన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను జయించి సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. నాడు వైఎస్సార్ రైతుల శ్రేయస్సుకై.... 2లో



### జనసేన చూపు నంద్యాలవైపు..?

# ఎవరి సైకిల్‌కి ఎసరు పెట్టనుందో..!?

: హరిరామజోగయ్య జారీ చేసిన జాబితాలోశెట్టి విజయ్‌కుమారు పేరు?

: నంద్యాల,అళ్లగడ్డ నియోజక వర్గాల్లో టెంక్షన్ పుట్టిస్తున్న జాబితా?





**నంద్యాల, డిశంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో 2024లో జరుగనున్న కురుక్షేత్రములో ఎవరు విన్ఎరు అంటే విషయాలపై రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా చర్చలు సాగుతున్నాయి. ముఖ్యంగా 2024 ఎన్నికల్లో జనసేన, తెలుగు దేశం కలిసి పోటీ చేయనున్నాయి. ఇప్పటికే రెండు పార్టీల మద ్య అవగాహణ ఒప్పందము కుదిరింది. దీనికి తోడు ఉమ్మడి మ్యానిఫేస్టోతో జనాలోకి వెళ్లనున్నారు. ఇందులో బాగంగరాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టి కొన్ని సీట్లను తెలుగు దేశం పార్టి ముందు ఉంచింది. గత ఎన్నికల్లో ముక్కోణపు పోటీలో జనసేన కేవలము ఒక్క స్థానమునకు మాత్రమే పరిమితము కావడము జరిగింది. చివరికి పార్టి అధ్యక్షులు పవన్ పోటీ చేసిన రెండు స్థానాల్లో అపజయం పాలు కావడము జరిగింది. దీనితో ఈసారి ఎలాగైన వైసిపి వ్యతిరేఖ ఓటు చీల్చకూడదనే నిర్ణయంతో జనసేన తెలుగు దేశంతో పొత్తుకు సిద్దమైంది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా బలిజ సామాజిక ఓట్లు అదికముగా ఉన్న చోట్లను జనసేన ఎన్నుకున్నట్లు సమచారము అందులో బాగంగా నంద్యాల జిల్లాను కూడా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. నంద్యాల జిల్లాలోని నంద్యా, అళ్లగడ్డ ప్రాంతాల్లో బలిజ ఓటర్లు దండిగా ఉన్నారు. 2లో

# అంతరాష్ట్ర ఇరానీ గ్యాంగ్ చైన్‌స్నాచర్ అరెస్టు

### - 28.8 తులాల బంగారు అభరణాలు, మోటార్ సైకిల్ స్వాధీనం



**నంద్యాల క్రైం, డిసెంబరు 20, ప్రభాతవార్తః** అంతరాష్ట్ర ఇనానీ చైన్‌స్నాచర్ అక్బర్ అలీ మహారాష్ట్రకు చెందినవాడు. పద్మానంది గుడి వెనుకభాగంలో ఉండగా అరెస్టు చేసి ఇతని నుంచి 28.8 తులాల బంగారు అభరణాలు, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, త్రీటౌన్ సిఐ నరసింహులు, షాదిక్ అలీ సిఐ, జిల్లా క్రైం పార్టీతో కలిసి విలేఖరుల సమావేశంలో నిందితుడి వివరాలు వెల్లడించారు. ముద్దాయిలు ఉదయం, సాయంకాలం చీకటీ సమయాల్లో కిరాణం అంగళ్ళవద్దకు వెళ్లి అక్కడ మహిళలు ఉన్నట్లయితే వారితో కొనుకున్నట్లు నటించి వారి వద్ద నున్న బంగారు చైన్లను గుంజుకొని మోటార్ సైకిల్‌పై పారిపోతారని తెలిపారు. ఒంటరి మహిళలు, వాకింగ్, ఒంటరి మహిళలు వీధుల్లో ఉంటే వారిని టార్గెట్ చేసుకొని మోటార్ సైకిల్‌పై పారిపోతారు. నేరానికి పాల్పడే ముందు అతని మోటార్ సైకిల్ యొక్క నంబర్లు పీకివేయడం, ముందు బండి నడిపే వ్యక్తి హెల్మేట్ పెట్టుకొని బైక్ డ్రైవ్‌చేస్తు వెనుకల కూర్చున్న ముఖం కనిపించకుండా మాస్క్ ధరించి చైన్‌స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిందితునిపై నంద్యాల సబ్ డివిజన్‌లో ఐదు కేసులు, డోన్ సబ్‌డివిజన్‌లో మూడు కేసులు, కర్నూలు జిల్లాలో 4 కేసులు, అనంతపురం జిల్లాలో 4 కేసులు వెరసి 15 కేసులున ్నట్లు తెలిపారు. ఏవరైనా అపరచితులు ఇంటివద్దకు వచ్చి మేం మున్సిపాలిటిలో పనిచేస్తున్నాం, పలాన ఉద్యోగులమని చెప్పి ఇళ్ళలో ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతున్నారు. వ్యక్తిపై అనుమానం వస్తే మా ఇంట్లో మా వారు లేదా ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన వ్యక్తి ఐడికార్డు అడగాలని తెలిపారు. అనుమానం వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈసమావేశంలో ఎస్ఐ బాబు, రాంమోహన్‌రెడ్డి, జలదుర్గం పిఎస్ఐ విజయ్, హెడ్‌కానిస్టేబుల్ గౌస్, పిసి షాకీర్‌లు పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిత్యం కష్టపడే జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందాం

**బనగానపల్లె, డిసెంబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని 5వ గ్రామ సచివాలయం పరిధిలో గల ఎస్టీకాలనీ, యాదవ కాలనీలల్లో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే గ్రామపెద్దమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో లభించినటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను వారిని స్వయంగా అడిగి తెలుసుకుని కార్యక్రమాన్ని సాగించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించేందుకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వాలంటీర వ్యవస్థను తీసుకువచ్చారని ఆయన తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. 2లో

## అధికవడ్డీ వల్ల ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ మహిళ

**అవుకు, డిసెంబరు 20, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని ఈబిసి కాలనీకి చెందిన మహిళ కుటుంబంలో సమస్యల వల్ల ఆత్మహత్య చేసిన ప్రయత్నం ఒక అలస్యంగా వెలుగుచూసింది. విశ్వసనీయ సమాచార వర్గాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహిళ భర్త మండల కేంద్రంలో పలువురు వద్ద అధిక వడ్డీతో అప్పులు తీసుకున్నారు. అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడిచేయడంతో భార్యభర్త్తలు గొడవపడ్డారు. అనంతరం భార్య ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు తెలుసో ్తంది. బాధితురాలిని బనగానపల్లె ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అధిక వడ్డీల వల్ల ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని ఈ సమస్యపై పోలీసులు చర్య తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



**చాగలమర్రి, డిసెంబర్20, ప్రభాతవార్త:** మండలంలోని గొడిగనూరు గ్రామ సమీపంలో బుధవారం మోటర్ సైకిల్, కారు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని కొత్త పల్లెకు చెందిన పెద్ద ఈశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డిలు ద్విచక్రవాహనంలో కొత్తపల్లె నుండి ముత్యాలపాడుకు వెలుతుండగా అహోబిలం నుండి పోరుమామిళ్లకు వెలుతున్న కారు మోటర్ సైకిల్‌ను ఢీకొట్టడంతో మోటర్ సైకిల్ పై వెలుతున్న ఈశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వీరిని చాగలమర్రిలోని కేరళ వైద్యశాలకు తరలించారు .పెద్దఈశ్వర్‌రెడ్డికి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.




# వణికిస్తున్న చలి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సంవత్సరం మొత్తం పడాల్సిన వర్షం ఒక్క రోజే కురవడంతో ఊళ్లకు ఊళ్లే మునిగిపోయాయి.. తమిళనాడుకు సరిహద్దు జిల్లా అయిన ఉమ్మడి నెల్లూరు జిల్లాలో భాగమైన తిరుపతి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు మరో పర్యాయం జల గండం తప్పదా అనే ఆందోళన పీడిస్తోంది.. కాగా పొగ మంచు కమ్ముకోవడంతో ప్రజలు తెల్లవారు జాము వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. మిచౌంగ్ తుఫాన్ తరువాత ఈ శీతల వాతావరణం యొక్క తీవ్రత మరింత తీవ్రమైంది.. దీని ఫలితంగా పలు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 21 డిగ్రీల వరకు క్షీణించాయి.. ఇంకా దట్టమైన పొగమంచు, వర్షాల కారణంగా చలి గాలులు మరింత తీవ్రమవు తాయని తెలుపుతున్నారు..

**కేరళ కరోనా కేసులతో ఏపి ప్రజల్లో ఆందోళన:** మూడేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మరోసారి ఆందోళన కల్గిస్తోంది.. కోవిడ్ కనుమరుగై పోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఒక్కసారిగా కేసుల పెరుగుదల ఉలిక్కిపడేలా చేస్తోంది.. భారత్‌లో ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో మరో సారి పెద్ద సంఖ్యలో కేసులు పెరుగుదల కనిపించింది.. ఒక్కరోజే దేశ వ్యాప్తంగా 186 కేసులు వెలుగు చూసాయి.. చాలా రోజుల తరువాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి కావడంతో అంతా ఆందోళనకు గురవుతున్నారు.. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం భారతదేశంలో బుధవారం కోవిడ్ కొత్త కేసులు 186 వెలుగు చూసినట్లు వెల్లడించారు.. అందులో అత్యధికంగా కేరళలోనే నమోదు కావడం గమనార్హం.. తాజా కేసులతో కలిసి దేశంలో మొత్తం 900లకు పైగా కేసులు యాక్టివ్‌గా ఉన్నాట్లు తెలుస్తోంది.. ప్రస్తుతం చలికాలం కావడంతో ఇన్ఫ్లూయింజా వంటి వైరస్‌ల కారణంగా కోవిడ్ కేసుల్లో పెరుగుదల కనిపిస్తోందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.. కోవిడ్ కేసుల పెరుగుదలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.. చలికాలంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచిస్తోంది..కాగా కేరళలో అధికంగా కేసులు వెలుగులోకి రావడం, ఆ రాష్ట్రంలోనే శబరిమల్లైలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి వద్దకు మండల దీక్ష ముగింపు సందర్భంగా మన రాష్ట్రం నుంచి ముఖ్యంగా పలు జిల్లాల నుంచి వేలాదిగా అయ్యప్పస్వాములు కేరళ రాష్ట్రానికి వెళ్తున్నారు.. జనవరి మకర సంక్రాంతి వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది.. ఈ పరిస్థితిల్లో కరోనా వ్యాప్తి ఎలా ఉండబోతుందోనన్న ఆందోళన ఏర్పడుతోంది.. ఓ వైపు చలిగాలులు మరోవైపు భారీ వర్షాల హెచ్చరికలు,, కరోనా వార్తలతో అందరి అంతరంగంలోనూ ఏదో తెలియని ఆందోళన, అయితే చలిగాలుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిల్లలు, వృద్ధులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా వేడినీరు, తాగాలని, ఆహారం కూడా వేడిగా ఉన్నప్పుడే స్వీకరించాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, శీతాల పానీయాలకు దూరంగా ఉండాలని వైద్య నైపుణులు సూచిస్తున్నారు..

## ప్రజల కోసం నిత్యం కష్టపడే జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందాం

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుండడంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి సీసీ రోడ్లు,జలజీవన్ కింద ఇంటింటికి తాగునీరు,జగనన్న కాలనీలు,సచివాలయ భవనాలు,ఆసుపత్రుల అభివృద్ధి,రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నరన్నారు.నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు వచ్చిందని ప్రజలంతా సంతోషంగా ఉంటున్నరన్నారు.సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలన్నా,రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా తనను గెలిపించాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజల పై ఉందని ఆయన అన్నారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఏ.శివరామయ్య,గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్,ఎంఈవో స్వరూపరాణి,గ్రామీణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సాయికృష్ణ,విద్యుత్ ఏఈ శ్రీనివాసులు,మండల జెడ్పీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మ,బనగానపల్లె మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ,భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు,ఎంపిటిసిలు వెంకటసుబ్బయ్య,అబ్దుల్ తాహీద్,వార్డుమెంబర్లు జి.టి.వెంకటరామిరెడ్డి,పెయింటర్ ప్రసాద్,కుమ్మరి సురేష్‌బాబు,భానుముక్కల రైతు సంఘం అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి,వెంకటరెడ్డి,బూత్ కమిటీ కన్వీనర్లు చిలకన్నగారి శ్రీరాములు,కూరగాయల రహిమాన్,అబ్బాస్,సునార్ ఇగ్బాల్,ఇలాహీ హోటల్ రఫి,సూరా కిషోర్,విశ్రాంత ఎస్ఐ ముస్తఫా,గుడ్‌మార్నింగ్ హోటల్ అధినేత సజ్జాత్,వెల్డింగ్ హాజీ సబ్దార్,ముర్తుజా, సాబ్జాన్,మహిదీ,అలీ అబ్బాస్,మోడల్ స్కూల్ విదా ్యకమిటీ చైర్మన్ చాంద్‌బాషా, ఖానిక్,బాషా,శివవరం మధు,కోనేటి శ్రీనివాసులు,బిల్ల నాగరాజు,గొల్ల మనోహర్,గౌండా మాబాషా,యూనుస్,గాజుల వలి,కృష్ణమూర్తి,చాకలి ప్రసాద్,చాకలి వెంకటరమణ,గౌండా కంబగిరి,గౌండా సుబ్బయ్య,బోయపేట నవీణ్,గొల్ల శేషు,సోహేల్,కోనేటి దుర్గా,తెలుగుపేట నాగేంద్ర,తెలుగుపేట అంజి,కొండపేట సాధక్,గొల్ల బాలుడు,మధుసూదన్,అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన చూపు నంద్యాలవైపు..? ఎవరి సైకిల్‌కి ఎసరు పెట్టనుందో..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** దీనితో జనసేన నాయకుడు హరిరామజోగయ్య విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో నంద్యాల జిల్లాకు చెందిన శెట్టి విజయకుమారు అందులో పొందు పరచినట్లు సమాచారము. ఈయన నంద్యాల జిల్లా అళ్లగడ్డ నియోజక వర్గంలోని రుద్రవరము మండలం అలమూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఈయన పేరు జనసేన జాబితాలో కనపరచముతో నంద్యాల, అళ్లగడ్డ బిలిజ నేతలు హర్షం వ్యక్తం చేస్తునా న్నరు. ఈయన పారిశ్రామిక వేత్తగా మంచి గుర్తింపు ఉన్నవ్యక్తి. కరోని సమయంలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసిన వ్యక్తిగా ముద్ర పడింది.ఈయన అర్రౌ అను కన్‌సెక్షన్ లిమిటెడ్ అదినేత.కాపు బలిజ ఒంటరి తెలగ నిత్య అన్నదాన సత్రము అధ్యక్షులు అందుకే హరిరామజోగయ్య ఇతనిని నంద్యాల నుండి జనసేన టికెట్టుకు ఎంపిక చేశాడనే వాదనలు బలంగా వినిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో జనసేన పార్టి తరుపున పోటీ చేయడానికి అర్హుడు విజయ్‌కుమారు ఒక్కడే అనే సంకేతాన్ని పార్టి అధ్యక్షులు పవన్‌కు పంపినట్టు సమాచారము.ఈయనకు కూడా రాజకీయాలోకి రావలనే అసక్తి కూడా ఉన్నట్టు సమాచారము.ఈయన సామాజిక వర్గం కూడా విజయకుమారు రావాలని కోరుకుంటున్నారు.ఇలాంటి తరుణంలో జనసేన అదిష్టానము నంద్యాలకు ఈయనను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దీనికి తోడు నంద్యాలలో సైకిల్ కోసం ఇరువర్గాలు తలపడతున్నాయి.గతంలో నంద్యాలకు యంయల్ఎగా పని చేసిన వ్యక్తి భూమా బ్రహ్మానందరెడ్డి 2019లో ఓటమి చెందారు ఈయనతో పాటు ఫరూక్ కూడా మంత్రిగా శాసన మండలి చైర్మన్‌గా డిప్యుటి స్పీఖరుగా కూడా పని చేసిన అనుభవము ఉంది. దీనితో సైకిల్ నాది కాదు నాది అంటు ఇద్దరు కత్తులు దూసుకుంటున్నారు.దీనితో టికెట్టు ఎవరికి ఇచ్చిన మరొకరు వెన్ను పోటు పొడువడము ఖాయమనే పరిస్థితి నంద్యాలలోనెలకొని ఉంది.ఇటీవల నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మాండ్ల శివానందరెడ్డి ఇద్దరి మద్య దౌత్యము నడిపిన కూడా భూమా సున్నితంగా తిరస్కరించారు.అలాగే ఫరూక్ స్వయాన వెళ్లి బాబు షూర్టి భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమానికి అహ్వానించిన కూడా భూమా స్పందించ లేదు. 5సంవత్సరాల పాటు ఇంచార్జిగా ఉండి కష్టాలను ఎదుర్కొని డబ్బులు ఖర్చు చేసుకున్నానని నాకు కాదని మీకు ఇవ్వడము ఎలా అన్నట్లు తెలుస్తోంది.ఇలా నంద్యాల సైకిల్ కోసం ఇద్దరు పోటీ పడుతుండగా ఇక్కడ సైకిల్ గతి ఏమిటినే అలోచన సమయంలో జనసేన పార్టి అభ్యర్థుకి ఇక్కడ స్థానము ఇవ్వాలని హరిరామయ్య జోగయ ్య కోరడము జరిగినట్లు సమాచారము. అలాగే అళ్లగడ్డలో బిలిజ సామాజిక వర్గం బలంగా ఉందని అక్కడి టికెట్టు కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారము.అళ్లగడ్డ నియోజక వర్గంలో ఒక మండలమైన రుద్రవరము మండలం అలమూరు గ్రామానికి చెందిన పారాశ్రామిక వేత్త అయిన శెట్టి విజయ్‌కుమారు పేరును జనసేన జాబితాలో ఉండటము రెండు నియోజక వర్గాల్లో కలవర పెడుతుంది.అలాగే విజయకుమారుకు బలిజి సామాజిక వర్గంలో ప్రజాదరణ అదికముగా ఉంది.అలాగే వారి తాతల కాలం నుండి రాజకీయాల అనుభవము కదా ఉన్నట్లు సమాచారము.మరి రెండు నియోజక వర్గాల్లో ఎవరికి ఈయన ఘాటు తగులుతుందో అనే అక్కడి ప్రజలు చర్చించుకుటంటున్నారు చూద్దాం అయన ఎలా స్పందిస్తా రో?

## డోన్-పత్తికొండ నియోజకవర్గాలను పంచుకున్న.. ఆ రెండు కుటుంబాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తే నేడు ఆయనకు తగ్గ తనయుడుగా జగనన్నకు రైతుల కష్టాలు తెలుసు కావున తాను అడిగిన వెంటనే హంద్రీనీవా కాలువ నుంచి డోన్,పత్తికొండ నియోజకవర్గంలోని చెరువులను పైపులైన్ ద్వార నీళ్లు మళ్లించి రైతుల కళ్లలో ఆనందం చూపి జలప్రధాతగా నిలిచారన్నారు.తాను ఇటీవలె బోగోలు చెరువులో గంగమ్మ పూజ చేసి వచ్చానన్నారు.చంద్రబాబు నాయుడు,తెదేపా నాయకులు ఇటీవల బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ అని 2019లో మాయమాటలు చెప్పి మోసం చేసినట్లుగా నేడు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు.వీరిని నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు.వెల్దుర్తి పట్టణ ప్రజలు తాను ఎన్నికలకు ముందు వచ్చిన సమయంలో త్రాగునీరు అందించాలని అక్కచెల్లెమ్మలు అడిగారని,వైకాపా ప్రభుత్వం వచ్చాక జగనన్నకు చెప్పి మీ సమస్యను తీరుస్తానని చెప్పానన్నారు.చెప్పినట్టుగా రూ.3కోట్ల రుపాయలు వెచ్చించి సిఎం జగనన్న సహాకారంతో హంద్రీనీవా కాలువ నుంచి ఫిల్టర్‌బెడ్ వేయించ పైపులైన్ ద్వార వెల్దుర్తి పట్టణానికి శాశ్వతపరిష్కారం కింద త్రాగునీరు తెప్పించామని గుర్తుచేశారు.

**-డోన్-పత్తికొండ నియోజకవర్గాలను పంచుకున్న ఆ రెండు కుటుంబాలు-రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి..**

డోన్-పత్తికొండ నియోజకవర్గాలను ఆ రెండు కుటుంబాలు పంచుకున్నాయని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి కోట్ల-కెఇ కుటుంబాలను ఉద్దేశించి అన్నారు.ఆ రెండు కుటుంబాలు సంప్రదింపులు చేసుకోవచ్చు.ఏమైనా మాట్లాడుకోవచ్చు అన్నారు.వారు నడిపిన ఫ్యాక్షన్ గొడవల్లో వందలాది మంది ప్రాణాలు పొగొట్టుకున్నది నిజం కాదా అన్నారు.అభివృద్ధి పనుల ప్రారంభానికి మండల కేంద్రమైన వెల్దుర్తికి చేరుకున్న బుగ్గన ప్రారంభ కార్యక్రమాలు పూర్తి అయ్యాక పాతబసా ్టండ్‌లో ఏర్పాటుచేసిన సభలో మంత్రి బుగ్గన మాట్లాడారు.2014లో చంద్రబాబునాయుడు ఎన్నికల వాగా ్దనాలు చేశారు.రైతులకు రుణమాఫీ అన్నారు.చేశారా లేదే,సిలిండర్‌లు ఇస్తామన్నారు.నిరుద్యోగభృతి అన్నారు.ఇచ్చారా లేదే.నాడు ఇవ్వని వారు నేడు అధికారంలోకి వస్తే చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.కళ్ల ముందు అభివృద్ధి కనపడుతున్న ప్రతిపక్షాల విమర్శలు చేయడం తగదని హితవు పలికారు.పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మనింటి ఆడపిల్ల అని పట్టుపట్టి అభివృద్ధి పనులకై సిఎంను,నన్ను ఒత్తిడి చేసి నిదులు విడుదల చేయించి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేశార న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,జడీ ్ప చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య,రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీరాములు,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటివెంకటరామిరెడ్డి,బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వెల్దుర్తి,రామళ్లకోట సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,పి.నిర్మల,డిసిహెచ్ఎస్ మాధవి, సూపరింటెండెంట్ బాలచంద్రారెడ్డి,ఏపిఎంఎస్ఐడిసి ఎస్ఇ రమేష్‌రెడ్డి,ఈఈ వివి కుమార్, తహశీల్దార్ శివరాముడు,ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఇఒఆర్డీ నరసింహులు,ఆర్అండ్‌బి అధికారులు,మెడికల్ ఆఫీసర్లు,హస్పిట్ వైద్యసిబ్బంది, వైకాపా నాయకులు రత్నాపల్లి రమణారెడ్డి, బొమ్మన రఘురెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,రామళ్లకోట మాధవస్వామి, రాధాక్రిష్ణారెడ్డి,శ్రీరాంరెడ్డి,నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, రామయ్య, వెంకటనాయుడు,

## 24న జరిగే మహాసింహగర్జనను జయప్రదం చేయండి

**ఆలూరు,డిసెంబరు 20,ప్రభాతవార్త :** ఈ నెల 24న ఆలూరులో జరిగే మాదాసి-మాదారి కురువ మహ సింహగర్జనను జయప్రదం చేయాలని మాదాసి-మాదారి కురువ సంఘం తాలుక నాయకులు పెద్దహ్యాట మల్లయ్య,రామ్మోహన్,ఎల్లార్తి ఎస్‌కె గిరి,పంపాపతిలు పిలుపునిచ్చారు. బుధవారం ఆలూరు పట్టణంలోని మాదాసి-మాదారి కురువ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కురువ సంఘం సీనియర్ నాయకులు,హాలహర్వి వైస్ ఎంపిపి వన్నూరప ్ప,మాజీ ఎంపిపి బసప్పలు హాజరై మాట్లాడుతూ ఈ నెల 24న ఆలూరు పట్టణంలో మాదాసి-మాదారి కురువ మహ సింహగర్జన కార ్యక్రమం శశికళ కృష్ణమోహన్ ఆద్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపి,తెలంగాణ, కర్ణాటకల నుండి రాజ్యసభ సభ్యులు,ఎంపిలు,ఎమ్మెల్యేలు,మంత్రులు భారీ స్థాయిలో పార్టీలకు అతీతంగా కురువ కులబాంధవులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మరచేడు దేవేంద్రప్ప,చింతకుంట వీరేష్, గోవిందు,బసవరాజు,టీచర్ శ్రీనివాసులు,రమేష్,నెరణికి మరిమల్ల తదితరులు పాల్గొన్నారు.

## గజ్జహళ్లి విద్యార్థులకు బస్సులు నడపాలి

**ఆదోని రూరల్,డిసెంబరు 20,ప్రభాతవార్త :** గజ్జహళ్లి విద్యార్థుల కోసం బస్సులు నడపాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. బుధవారం ఆలూరు నియోజకవర్గంలో హొళగుంద మండలంలోని గజ్జహళ్లి గ్రామ విద్యార్థులు బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగని సంప్రదించగా వారు బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ దృష్టికి తీసుకురావడంతో బిజెవైఎం ఆద్వర్యంలో పట్టణంలోని ఆర్టీసి డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రతిరోజు ఉదయం గజ్జహళ్లి నుంచి ఆదోనికి మరియు సాయంత్రం ఆదోని నుండి గజ్జహళ్లికి బస్సును ఏర్పాటు చేయాలన్నారు. మంత్రి జయరాం సొంత నియోజకవర్గంలో చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. వీలైనంత త్వరగా ఆర్టీసి వారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రామ ప్రజలు ఐక్యమత్యంగా జీవించాలి

**బూదూరు(మంత్రాలయం),డిసెంబర్ 20,ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఐక్యమత్యంగా జీవించాలని డిఎస్‌పి సీతారామయ్య అన్నారు.బుధవారం మండల పరిధిలోని బూదూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.బాల్య వివాహాలు చేయడం చాలా నేరమన్నారు.రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించాలన్నారు.సివిల్ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు.దొంగతనాలపై ప్రజలు ముందు జాగ్రత్తలు కలిగి ఉండాలన్నారు.అనంతరం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిల సమస్యలపై కొనసాగుతున్న సమ్మెపోరాటం

**ఆత్మకూరు డిసెంబర్20,ప్రభాతవార్త:** గత 9రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడిల సమస్యలపై నాణ్యమైన పోరాటం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకునే విదంగా సమ్మె కొనసాగిస్తున్నారు. బుదవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు ర్యాలీ మీదుగా బయలు దేరి మరి కొందు అంగన్‌వాడిలు బిక్షాటన చేస్తూ తమ నిరసన తెలియజేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మెకు తెలుగుదేశం ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు రవిప్రసాద్ తమ సంపూర్ణమైన మద్దతు తెలియజేశారు. అనంతరం ఎస్ఐ హుసేన్‌బాషకు స్థానిక పోలీసుస్టేషన్‌లో అంగన్‌వాడిల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అంగన్‌వాడిలకు తెలంగాణ సర్కార్ తరహాలో వేతనాలు పెంచుతామని చెప్పిన నాయకుడు ఐదు సంవత్సరాల పరిపాలన పూర్తికావస్తున్నప్పటికి అంగన్‌వాడిల సమస్యలు ఎక్కడా వేసిన గొంగలి నెలకొందన్నారు. పనిబారంతో ఉదో ్యగం చేస్తున్న అంగన్‌వాడిలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేసి ప్రభుత్వ ఉదో ్యగుల తరహాలో ఉదో్యగ భద్రత కల్పించాలని వివరించారు. ప్రభుత్వం స్పందించేంత వరకు అంగన్‌వాడిల సమ్మె పోరాటం కొనసాగుతునే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్‌నాయక్, రణదీర్, మంజుల, లక్ష్మిదేవి, చెన్నమ్మ, వాణి, వెంకటలక్ష్మి, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పొలం బడి క్షేత్ర దినోత్సవం

**కొత్తపల్లి,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందికుంట గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా క్షేత్ర దినోత్సవం మండల వ్యవసాయశాఖ అధికారి మహేష్ ఆధ్వర్యంలో జరిగింది. పొతంబడి రైతు తిరుపతిరెడ్డి మాట్లాడుతు తన పొలంలో విత్తనం వేసినప్పటి నుండి ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలను రైతులకు వివరించారు. పొలంలో లింగ దర్శక బుట్టలు మరియు జిగురు పల్లెములను పెట్టడం వలన కలిగే లాభాలను తెలిపారు. పొలంలో అధిక ఖర్చులను తగ్గించి దిగుబడి పెంచి రైతునే నిర్నేతగా చేయడమే పొలం బడి ముఖ్య ఉద్దేశ్యమని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నారాయణరెడ్డి, ఎం.పి.టి.సి. బాలరాజు, సలహా మండలి సభ్యులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం నేరం..విద్యుత్‌ను ఆదాచేయండి

**మంత్రాలయం,డిసెంబర్ 20,ప్రభాతవార్త:**

విద్యుత్ చౌర్యానికి పాల్పడడం నేరమని ప్రతిఒక్కరూ విద్యుత్‌ను ఆదా చేయాలని ట్రాన్ స్కో ఏఈ గోవిందు అన్నారు.బుధవారం మండల పరిధిలోని రచ్చుమర్రి మోడల్ స్కూల్‌లో ఇంధన పరిరక్షణ-దాని చిట్కాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఅంశంపై విధ్యార్థినీ,విధ్యార్థులకు ఎస్‌ఏ రైటింగ్ కాంపిటిషన్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఆదాతో కలిసొచ్చే ఖర్చులను వివరించారు.ఇస్త్రీపెట్టె,ఎలక్ట్రిక్ కుక్కర్, ఫ్రిడ్జ్,ఫ్యాన్‌లు,ఏసి,గీజర్,వాషింగ్ మెషిన్‌లను ఏ విధంగా వాడితే విద్యుత్‌ను ఆదా చేయవచ్చో తెలియజేశారు. అనంతరం విధ్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మణిమంజరి, తహ శిల్దార్ చంద్రశేఖర్,మోడల్ స్కూల్ ప్రిని ్సపల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తుల పంపిణీ

**చాగలమర్రి,డిసెంబర్20,ప్రభాతవార్త:** స్థానిక చాగలమర్రి పట్టణంలోని పేద క్రైస్తవులకు ప్రముఖ వ్యాపారవేత్త,చక్రంబీడీ అధినేత ముల్లా షబ్బీర్ అహమ్మద్ బుధవారం ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు.క్రిస్మస్ పండుగ దగ్గర్లోనే ఉండడంతో పేదలైన క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు.ప్రతి ఏడా క్రిస్మస్ పండుగ సందర్భంగా పేదక్రైస్తవులకు ఉచితంగా దుస్తులను ఆయన పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోరదులకు క్రిస్మస్ పండుగ ఎంతో పవిత్రమైందని అలాంటి పవిత్రమైన పండుగను సంతోషంతో ప్రతిఒక్కరు జరుపుకోవాలనే ఉద్దేశ్యంతోనే దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఆయన అందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**ఆస్పరి,డిసెంబరు 20,ప్రభాతవార్త :** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసి నష్టపోయిన వారికి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ,మండల అధ్యక్షుడు రామాంజ నేయులు,రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామిలు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కైరుప్పుల, కారుమంచి, యాటకల్లు, ములుగుందం,ఆస్పరి గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనిదినాలు కుటుంబానికి 200రోజులు కల్పించాలని,రోజువారి వేతనం రూ.600లు వేతనం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి చౌక డిపోల ద్వారా బియ్యం,కందిపప్పు మంచి నూనె వంటి 14రకాల నిత్యావసర వస్తువులు 6నెలల పాటు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు,వ్యకాస కార్యకర్తలు పెద్ద వీరభద్ర,రాజశేఖర్,ప్రకాష్ తదితరులున్నారు.

## ఉపాధి పనులపై బహిరంగ విచారణ

**పెద్దకడబూరు,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** పెద్దకడబూరు మండలంలో 1-4-2022 నుండి 31-3-2023 వరకు జరిగిన ఉపాధి పనులకు సంబంధించిస్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఏపిఓ రామన్న బుధవారం విలేకరులకు తెలిపారు.ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలో 20 పంచాయతీల్లో జరిగిన పనులపై ఈ నెల 10వ తారీఖు నుండి సామాజిక బృందం అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనులనుపరిశీలించి పనులకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు.కూలీలకు వేతనాలు విషయంపై నేరుగా కూలీలతో మాట్లాడి సమాచారం రాబట్టినట్లు పేర్కొన్నారు.వీటితో పాటు పంచాయతీ రాజ్, హౌసింగ్,పింఛన్లు,సర్వశిక్ష అభియాన్ తదితర అన్ని శాఖలకు సంబంధించిన వాటిపై సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా ప్రజావేదికలో చర్చిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారన్నారు.

## జగనన్న విదేశీ విద్యా దీవెనతో విద్యార్థుల కల సాకారం

**(మొదటి పేజీ తరువాయి ) :** దరఖాస్తు చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా లబ్ధి పొందిన ఒక లబ్ధిదారురాలు రూ.6,00,400/- (ఎస్సీ-1), జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం ద్వారా లబ్ధి పొందిన ముగ్గురు అభ్యర్థులకు (కాపు - 1, ఎస్సీ-1, బిసి-బి-1) లక్ష రూపాయలు చొప్పున రూ.3లక్షలు మొత్తం కలిపి రూ.9,00,400/-ల మెగా చెక్కును జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యేలు, నగర మేయర్, డిప్యూటీ మేయర్, డిసిఎంఎస్ ఛైర్మన్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడి రంగలక్ష్మి దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐ విచరణకు ఆదేశించాలి

**ఆదోని రూరల్,డిసెంబరు 20,ప్రభాతవార్త :** కుంగిపోతున్న బసాపురం ఎస్ఎస్ ట్యాంకు నాసిరకం నిర్మాణంపై సిబిఐ విచారణకు ఆదేశించాలని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ అన్నారు. బుధవారం ఏపి హైకోర్టు చీఫ్ జస్టిస్‌కి ఆదోని జిల్లా సమితి తరువున ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో అవినీతి జరిగిందనేందుకు సంబంధించిన ముఖ్యమైన ఆధారాలు,వ్యయానికి సంబంధించిన వివరాలను,శిథిలావస్థ చిత్రాలను జడ్జికి అందచేయడం జరిగింది. బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ కుంగిపోతే పట్టణ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. తరతరాల పాటు పట్టణ ప్రజలకు భరోసాగా నిలవవలసిన ఎస్ఎస్‌ట్యాంకు కొందరి ధనదాహానికి బలైపోయిందన్నారు. ఇలాంటి అవినీతి పరులను చట్టప్రకారం శిక్షించాలన్నారు. కావున పట్టణ ప్రజల సంక్షేమం దృష్టా ్య హైకోర్టు జడ్జి సిబిఐ విచారణకు ఆదేశించాలని కోరారు.

## ట్యాబులను పరిశీలించిన మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్

**పగిడ్యాల, డిశంబరు 20,ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 8వతరగతి కి సంబంధించిన ట్యాబులను మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ బుధవారం పరిశీలించారు.జిల్లా పరిషత్ ఉన ్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు కె.మధుసూధనరావుతో మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ గురువారం రాష్ట్రముఖ్యమంత్రి జన ్మదినంసందర్భంగా ట్యాబులను పంపిణీ కార్యక్రమంపై చర్చించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ పగిడ్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 34,ముచ్చుమ ర్రి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు 54,అంబేద్కర్ గురుకులబాలికల పాఠశాలకు 80ట్యాబులు గురువారం రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా 8వతరగతి విద్యార్థులకు టా ్యబులను అందజేయడం జరుగుతుందనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు.

## వంటా వార్పుతో అంగన్‌వాడీల నిరసన

**చాగలమర్రి,డిసెంబర్20,ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రా ష్ట్ర కౌన్సిల్‌మెంబర్ చంద్రకళ,సీఐటీయు నాయకురాళ్లు నాగమణి,సంజమ్మ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వంటావార్పుతో తమ వినూత్న నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేశారని తెలిపారు.అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు తమ న్యాయపోరాటం ఆగదని స్పష్టం చేశారు.కనీస వేతనం చట్టప్రకారం తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తోపాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఆదేశాలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకురాళ్లు వహీదా,సుజాత,ఇందుమతి,అంగన్‌వాడీ సహాయకురాళ్లు గుర్రమ్మ,హసనమ్మ, సీఐటీయు నాయకురాళ్లు పద్మావతి,వసంత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు యూటీఎఫ్ మద్దతు

**చాగలమర్రి,డిసెంబర్20,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న నిరసన 9వ రోజుకు చేరుకుంది.బుధవారం యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బెన్నీ జాన్సన్,జిల్లా కౌన్సిలర్లు మహమ్మద్ గౌస్,శంకర్ తదితరులు శిబిరం వద్దకు చేరుకుని మద్దతు ప్రకటించారు.అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ పద్ధతులను ఏర్పాటు చేయడం తగదన్నారు.వారి నిరసన దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

## 22న జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపు



**ఆదోనిలీగల్, డిసెంబర్20, ప్రభాతవార్త;** ఈనెల 22వ తేదీన గుంటూరులోని అరండల్ పేట వైన్స్ డీలర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో జరిగే పీడీఎస్ఓ, ఎన్‌వైఎస్ రాష్ట్ర సదస్సుఉ విజయవంతం చేయాలని పీడీఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్, ఎన్‌వైఎస్ నాయకులు రంగస్వామి, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివ, మహిళా సెల్ కన్వీనర్ నిఖీత, శ్రావణి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో, గర్ల్స్ కళాశాలలో పీడీఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను ఒక సరుకుగా మార్చి ప్రయివేట్, ఆకర్పొరేట్ సామ్రాజ్యవాద శక్తులకు పాదాక్రాంతం చేసి వారికి అనుకూలమైన విద్యావిధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయన్నారు. దేశంలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థ కారణంగా దేశాభివృద్ధి ఎప్పుడో ఆగిపోయి రోజురోజుకి దిగజారిపోతుందన్నారు. విద్య కార్పొరేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాడాలని, అందరికీ విద్యాహక్కును సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ యువత శ్రమను కారు చౌకగా దోపిడీ చేస్తున్న సామ్రాజ్యవాద, బహుళజాతి కంపెనీలను వారి తొత్తులుగా వ్యవహరిస్తూ వాటి అనుకూల విధానాలను చేపడుతున్న పాలకుల విధానాలను వ్యతిరేకించాలన్నారు. విద్యార్థులు, మేధావులు, ప్రజాతంత్రవాదులు రాష్ట్ర సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపీడీఎస్ఓ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు జిల్లా ఐఎన్‌టీయుసీ సంపూర్ణ మద్దతు - జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న

**కర్నూలుకలెక్టరేట్,డిసెంబర్20,ప్రభాతవార్త:** నా ్యయమైన కోర్కెల పరిష్కారానికి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు న్యాయం జరగాలని జిల్లా ఐఎన్‌టీయుసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న తెలిపారు.బుధవారం ధర్నా చౌక్ నందు చేపడుతున్న అంగన్‌వాడీల దీక్షకు సంఘీభావం తెలుపుతూ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ సంజీవరెడ్డి,పీపీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మరియు డీసీసీ అధ్యక్షులు కె.బాబురావు ఆదేశాల మేరక ఈ రోజు అంగన్‌వాడీ కార్యకర్తలు చేపడుతున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల గురించి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మిక సంఘాలన్ని ఏకమై అంగన్‌వాడీలకు మద్దతు తెలిపి ప్రభుత్వం మెడలువంచి అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని బి.బతుకన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ ఐఎన్‌టీయుసీ అధ్యక్షులు ప్రతాప్,ఐఎన్‌టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు జేమ్స్,ఐఎన్‌టీయుసీ సెక్రటరీ మహేష్ పాల్గొని అంగన్‌వాడీలకు అండగా ఉంటామని మీ సమస్యలను ప్రజాసంఘాలన్ని కలిసి కార్యకర్తలకు మద్దతు ఉంటుందని తెలిపారు.

## జిల్లా వైసిపి పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆకుల ఖాజావలి

**మద్దికెర,డిసెంబరు 20,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెర గ్రామానికి చెందిన ఆకుల ఖాజావలి జిల్లా వైసిపి పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైనట్లు జిల్లా అధ్యక్షులు ఉత్తర్వులు పంపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖాజావలి ఎంపిక చేయడం పట్ల ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,జడ్‌పిటిసి సభ్యులు డి మురళీధర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ యాదవ్,మండల వైసిపి కన్వీనర్ గంపల వెంకటేశ్వర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం మైనార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఖాజావలి తెలిపారు.

## భగవద్గీతా శ్లోక కంఠస్థ పోటీలు..

**కోసిగి, డిసెంబరు 20, ప్రభాతవార్త :** శ్రీ భగవద్గీతా జయంతి సందర్భంగా గీతా మందిరం ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులకు భగవద్గీతాలో ఉన్న శ్లోకాల కంఠస్థ పోటీలను నిర్వహించబడునని నిర్వహకులు శ్యాంప్రసాద్, కృష్ణమూర్తి, సిద్దప్ప, నరేంద్రలు బుధవారం విలేకర్లకు తెలిపారు. ఈ నెల 22వ తేదిన శ్రీ గీతా మందిరంలో నిర్వహించు ఈ శ్లోక కంఠస్థ పోటీలకు సంబందించి భగవద్గీతలోని అధ: పంచదశోధ్యాయ నందు ఉన్న పురుషోత్తమ ప్రాప్తి యోగ: అధ్యాయం నుండి 20 శ్లోకాలు ఉంటాయన్నారు. ఇందుకు గాను వివిధ పాఠశాలలో 10వ తరగతిలోపు చదువుతున్న బాల బాలికలకు నాలుగు వర్గములుగా ఈ పోటీలను నిర్వహించబడునన్నారు. శిశు వర్గంలో నర్సరీ నుండి రెండవ తరగతి వరకు 1నుండి 5 శ్లోకములు, ప్రారంభ వర్గం నుండి 3,4,5 తరగతులలో చదువుతున్న విద్యార్థులకు పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయం లోని 1 నుండి 10 శ్లోకాలు, మాధ్యమిక వర్గం 6,7 తరగతుల విద్యార్థులకు 1 నుండి 15 శ్లోకాలు, ఉచ్ఛ వర్గం 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు 1 నుండి 20 శ్లోకాలు కంఠస్థం చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు ఎటువంటి ప్రవేశ రుసుం లేదని, ప్రతి తరగతిలో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానంలు ఉంటుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఈ నెల 21వ తేది లోపు గీతా మందిరం నందు తమ పేర్లను, పాఠశాల పేర్లను ఇవ్వగలరని, ముఖ్యంగా పోటీలలో పాల్గొనే విద్యార్థులకు శ్లోకాల శిక్షణ ప్రతి రోజు సాయంత్రం గీతా మందిరంలో ఇవ్వబడునని తెలిపారు. పోటీలలో పాల్గొన దలచిన వారు సెల్: 9542329193, 9985744585, 7981005779 అనే నంబర్లుకు సంప్రదించగలరని వివరించారు.

## అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి

**ఆదోని రూరల్,డిసెంబరు 20,ప్రభాతవార్త :** దక్షిణాది రాష్ట్రాలైన కేరళ,తమిళనాడులో కోవిడ్-19 సరికొత్త రకం జేఎన్-1 వైరస్ గుర్తించడంతో ప్రజల్లో ఆందోళన మొదలైందని కావున పట్టణ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణం నుంచి దక్షిణాది రాష్ట్రాలైన కేరళ,తమిళనాడు ప్రాంతాలకు వ్యాపారం నిమిత్తం అలాగే దైవ దర్శనాల కోసం రాకపోకలు ఉండడంతో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చూడాలన్నారు. ముందు జాగ్రత్తగా ఆసుపత్రుల్లో మందులను సమకూర్చుకోవాలని కోరారు. అలాగే సబ్ కలెక్టర్ పట్టణ ప్రజల ఆరోగ్యాలని పరిరక్షించేలా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దిలీప్‌దోక,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయినాథ్,యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్ తదితరులున్నారు.

## పంటలకు సాగునీరు అందించాలని రైతుల ఆవేదన



ఆత్మకూరు డిసెంబర్20,ప్రభాత వార్త: సిద్దాపురం చెరువులో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి లిఫ్టుఇరిగేషన్ ద్వారా రెండో కారుకు సాగునీరు అందించేందుకు సిద్దాపురం చెరువులో సాగునీరు అందుబాటులో ఉన్నప్పటికి ఇరిగేషన్ అధికారులు ఎందుకు సాగునీరును నిలిపివేశారని ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పరపు రవిప్రసాద్, దినకర్‌రావు, గ్రామ రైతులు ప్రదీప్, సుబ్బరావు, రవి, శరత్, నిరంజన్, షఫివుల్లాలు బుదవారం విలేకరుల ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రభిసాగులో సాగు చేసుకుంటున్న రైతన్నలకు రెండోకారు పంటలకు సాగునీరు అందిస్తామని మాటలు చెప్పి తప్పించుకుంటున్న పాలకులు త్వరలోనే బుద్ది చెబుతారని వివరించారు. సరైన సమయంలో రైతులకు సాగునీరు అందకపోవడంతో మండలంలోని కరివేన, బాపణంతాపురం, కొత్తరామాపురం, బానుముక్కల ప్రాంత రైతులు బావులలో, బోరులో నీళ్ళు ఉంటాయని రెండో పంట వేసుకోవడం జరిగిందని వివరించారు. ముందస్తు ప్రణాళిక లేకుండా అధికారులు సిద్దాపురం చెరువును నింపడంలో నిర్లక్ష్యం వహించడంతో దాని ఫలితమే నేడు 10 గ్రామాల రైతులకు ఎటువంటి సమాచారం లేకుండా గత 20 రోజుల నుంచి కాల్వకు నీటిని ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. ఈ సాగునీటి విషయంపై ఇరిగేషన్ అధికారులను, ప్రజాప్రతినిధిని రైతులు వెళ్లి అడుగగా మేము ఆపామని నిర్లక్ష్య సమాదానం చెప్పడం సరైందికాదని తెలిపారు. నంద్యాల జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారుల చొరవతో ఇప్పటికైన 5అడుగుల సాగునీరు సిద్దాపురం చెరువులో నిల్వ ఉండడంతో గ్రామీణ ప్రాంతాలలో వంతుల వారిగా అందిస్తే రైతులను కాపాడిన వారు అవుతారని వివరించారు. లేకుంటే రైతులు సాగు చేసుకుంటున్న పంటలు కళ్ళముందర ఎండిపోవడంతో రైతు ద్రోహిగా మిగిలిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మేము ఉండేది 5సంవత్సరాలే .. మీరుండేది 62 సంవత్సరాలు



కోవెలకుంట్ల,డిశంబరు 20,ప్రభాతవార్త : మేము ప్రజలచేత ఎన్నుకోబడ్డ వారమైన ఉండేది 5సంవత్సరాలే మీరు ఉండేది 62సంవత్సరాలని కోవెలకుంట్ల మేజరు గ్రామ పంచాయితీ ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుదవారము ఉదయం 11.30నిమిషాలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశము యంపిపి బీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన నిర్వహించారు. యంపిడిఓ సయదున్నీసా అజెండా ప్రకారము సభ నిర్వహించుకుందామని కోరగా అయా శాఖ పినతీరుపై చచ్చించుకున్నారు అనంతరము గృహనిర్మాణపై చర్చకు రాగా సభ వాడిగా వేడిగా సాగి ముగిసిన పిదప సూర్యనారాయణరెడ్డి కలుగ చేసుకుని ఇక్కడ ప్రజల చేత ఎనుకున్న మేము శాశ్వతము కాదు మేము ఉండేది కేవలము 5సంవత్సరాలు మాత్రమే అదికారులు పాత్రికేయులు చాలా కాలం ఉంటారని చెప్పారు. అందుకు అదికారులు, పాత్రికేయులు మాకు సహకరిస్తే మేము అబివృద్ది చేయడానికి వీలు కలుగుతుందని కోరడము జరిగింది.

## 24 నుండి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు



బెలుం(కొలిమిగుండ్ల),డిసెంబర్ 20,ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలో ఈనెల 24వ తేది నుండి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బి.మద్దిలేటి,శేషు,బుజ్జీ,పి.మద్దిలేటి,రమేష్‌లు బుధవారం వెల్లడించారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బెలుం గ్రామంలోని సీఎస్ఐ చర్చి సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ.15,016,ద్వితీయ బహుమతి రూ.10,016,తృతీయ బహుమతిగా రూ.7,016,చతుర్ధ బహుమతి రూ.5,016 అందించనున్నట్లు తెలిపారు.దాతల సహకారంతో ఈ బహుమతులను అందజేస్తున్నామని ఆసక్తి గల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.24వ తేదిలోపు సెల్:9652563600 ,9985554604 నంబర్లను సంప్రదించాలని వెల్లడించారు.

## రీ సర్వేలో కోల్పోయిన భూములు మాకివ్వాలని రైతుల ఆందోళన



సిబెళగల్,డిసెంబర్20,ప్రభాతవార్త: సిబెళగల్ మండల పరిధిలోని గుండ్రేవుల గ్రామంలో కొందరు రైతులు భూ రీసర్వేలో కోల్పోయిన తమ భూములను తమకు ఇవ్వాలని ఆర్డీవో హరిప్రసాద్ ఎదుట ఆందోళన చేశారు.రీ సర్వేలో భూములు కోల్పోన రైతులు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో జిల్లా కలెక్టర్ వీటి పై ఆర్డీవో హరిప్రసాద్‌ను గ్రామానికి వెళ్లి విచారించాలని సూచించడంతో బుధవారం ఆర్డీవో గ్రామానికి చేరుకున్నారు.ఈ మేరకు గ్రామానికి చేరుకున్న ఆర్డీవో రైతులు మాట్లాడుతూ గతంలో పట్టాదారు పాస్‌బుక్‌లో ఉన్నటువంటి భూమి కొలతల కంటే ఒక్కొక్క రైతుకు చెందిన భూమిలో 20 నుండి 60 సెంట్లు రీ సర్వేలో కోల్పోయినట్లు వారు ఆర్డీవోకు తెలిపారు.రీ సర్వే చేస్తే భూములు కొలతలు ఎలా తగ్గుతాయని వారు ఆర్డీవో వాగ్వివాదానికి దిగారు.అలాగే రీ సర్వే చేసే సమయంలో వీఆర్వో,సర్వేయర్ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేశారని వారు ఆర్డీవోకు తెలియజేశారు.పాత పట్టాదారు పాస్‌బుక్‌లో ఎంతైతే భూమి కొలతలు ఉన్నాయో అలాగే కొత్తగా మంజూరు చేసిన పట్టాదార్ పాస్‌బుక్కుల్లో అంతే ఎక్కించి ఇవ్వాలని వారు ఆర్డీవోను డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోతోపాటు తహసీల్దార్ శేషఫణి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి,వీఆర్వో తిరుపాల్,విలేజ్ సర్వేయర్,రైతులు ఉన్నారు.

## భిక్షాటన చేస్తూ అంగన్‌వాడీల వినూత్న నిరసన

– 9వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



గడివేముల, డిసెంబర్20, ప్రభాత వార్త; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సమ్మెపై మొండి వైఖరి మానుకొని, తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. గడివేములలో అంగన్‌వాడీలు వినూత్నంగా భిక్షాటన చేస్తూ నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, కనీస వేతనాలు పెంపుదల చేయాలని, ఆరు నెలల నుంచి బకాయిపడ్డ అంగన్‌వాడీ సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు తక్షణమే చెల్లించాలని అంగన్‌వాడీ యూనియన్ మండల నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు వసంతలక్ష్మి, రాములమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల కోసం నాలుగున్నర సంవత్సరాలుగా విజ్ఞాపన పత్రాలు అందజేయడం, శాంతియుత నిరసనలు, ధర్నాలు అనేక రూపాల్లో హక్కుల కోసం పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఆయాల పదోన్నతులు, వయో పరిమితి 50 సంవత్సరాలు పెంపుదల, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి ప్రమోషన్లు కల్పించడం, మెడికల్ లీవ్‌లు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రెసిడెంట్ యేసురత్నం, జిల్లా సహాయ కార్యదర్శి బాలవెంకట్, సీఐటీయూ పాణ్యం మండల కార్యదర్శి కె.భాస్కర్, రామచెన్నమ్మ, అపర్ణ, పుష్ప,లలితమ్మ, లక్ష్మిదేవి, రుక్మిణి, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌యూనియన్ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలో షాపుల బహిరంగ వేలం



కర్నూలు అర్బన్, డిసెంబరు 20, ప్రభాతవార్తః వ్యవసాయ మార్కెట్ కమిటీ కర్నూలు యార్డు వెలుపల ఉన్న దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించిన సంయుక్త సంచాలకులు కడప వారి సమక్షంలో నిర్వహించారు. మొత్తం 11 షాపులకు గాను వేలంలో రూ.10,100 నుండి రూ.23,600 అత్యధికంగా లబ్దిదారులు వేలం పాట పాడారు. ఈ వేలంలో 11 షాపులకు 32 అర్జీలు రాగ అత్యధికంగా వేలం పాట పాడినవారు షాపులను దక్కించుకున్నారు. ఈబహిరంగ వేలానికి కర్నూలు జిల్లా అగ్రిటెడ్ మరియు మార్కెట్ అఫీసరు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ వారు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన నేత సీఎం జగనన్న



ఆదోనిటౌన్, డిసెంబర్20, ప్రభాతవార్త; ప్రజలు మెచ్చిన నేత సీఎం జగనన్న అని, వచ్చే ఎన్నికల్లో మరోసారి అవకాశం ఇచ్చి అభివృద్ధికి బాటలు వేద్దామని మున్సిపల్ చైర్మన్ బోయ శాంతమ్మ, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జిలేకాబీ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోని పట్టణంలోని 17వ వార్డులో వార్డు ఇన్‌చార్జి తాయన్న అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద, బడుగు, బలహీనవర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అమ్మ ఒడి, వసతిదీవెన, పొదుపు మహిళలకు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, చేనేత వృత్తికి కులవృత్తులు చేసుకునే వారికి జగనన్న చేదోడు, 45 సంవత్సరాలు నిండిన మహిళలకు జగనన్న ఆసరా, జగనన్న గోరుముద్ద ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమేగాకుండా ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి పట్టాలు ఇవ్వడమేగాకుండా టిడ్కో ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ఇల్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 2008 సంవత్సరంలో రూ.2100 డీడీ కట్టిన వారందరికీ జగనన్న ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఒకటిన్నర సెంటు స్థలాలు పంపిణీ చేయడం జరుగుతోందని, పేద బడుగు, బలహీనవర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగనన్న పాదయాత్రలో మాట ఇచ్చిన్నరకారంగా నవరత్నాలు అమలు చేస్తూ ముందుకెళ్తున్నారని, పేద, బడుగు, బలహీన వర్గాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి సీఎం పని చేస్తున్నారన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో గెలిపించుకుని రాష్ట్రాభివృద్ధికి, పేదవాడి కుటుంబాల అభివృద్ధికి మీ అందరి సహాయ సహకారాలు అవసరమని ఓటు వేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కన్వీనర్లు శ్రీనివాసులు, బసవరాజు, గృహసారథులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉధృతమవుతున్న అంగన్‌వాడీ కార్యకర్తల నిరసనలు



కొలిమిగుండ్ల,డిసెంబర్20,ప్రభాతవార్త: అంగన్‌వాడీ కార్యకర్తల నిరసనలు రోజు రోజుకు ఉధృతమవుతున్నాయి. బుధవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో సీఐటీయు నాయకులు దావీదు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్న పద్దతిలో నిరసన వ్యక్తం చేశారు.గ్రామంలోని ప్రధాన రహదారులు,దుకాణాల వద్దకు వెళ్లి భిక్షాటన చేస్తూ ప్రభుత్వం పై నిరసన తెలిపారు.ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగనన్న అన్నల అండగా ఉంటానని అధికారం చేపట్టిన తరువాత అంగన్‌వాడీలను రోడ్డు పై వదిలేశాడంటూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు ఆరోపించారు.తమ న్యాయమైన డిమాండ్లను ఆమోదించేవరకు నిరవధిక నిరసనలు,దీక్షలు ఆపే ప్రసక్తేలేదని పునరుద్ఘాటించారు.అంగన్‌వాడీల సమస్యల పై సానుకూలంగా స్పందించడం వదిలేసి అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోయారు.ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మావతి,త్రివేణి, మహాలక్ష్మి,రేణుక,వసుంధర,శ్రీదేవి,లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో భిక్షాటన చేసిన అంగన్వాడి వర్కర్స్అండ్ హెల్పర్స్



పగిడ్యాల, డిశంబరు 20,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ ,సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో భిక్షాటన చేపట్టారు. పురవీదులగుండా తిరుగుతూ భిక్షాటనకు చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టారు. అంగన్వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ నాయకురాలు కుర్షిద్‌బీ, సాజిదాబేగం అధ్యక్షతన జరిగిన దీక్షల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ 9రోజులుగా వివిధరూపాల్లో అందోళన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వంస్పందించకపోవడం విడ్డూరమన్నారు. కనీసవేతనం కాకుండా నెలకు రూ.260000లు వేతనం ఇవ్వడంతోపాటు ఉద్యోగభద్రత కల్పించాలనీన్నారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాటూ ్యటీ ఇవ్వాలనీ అమలుచేయాలన్నారు. న్యాయమైన డిమాండ్స్‌ను అమలు చేయాలనీ లేనిచో పెద్ద ఎత్తున ఆంలోళన కార్యక్రమాలు చేపడతామనీ అంగన్వాడీ వర క్రర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కుర్షిద్‌బీ,సాజిదాబేగం, రాములమ్మ, ప్రభావతమ్మ,పద్మ,అనురాధ,హెచ్చరించార్లు తల్లులతోపాటు పిల్లలు కూడా దీక్షల్లో పాల్గొనడం విశేషం, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లు పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి



వెలుగోడు,డిసెంబర్ 20,ప్రభాతవార్త: మండల పరిధిలోని వెలుగోడు, వేల్పనూరు, గుంతకందాల, అబ్దుల్లాపురం, రేగడగూడూరు గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సి.వెంకటశివ, డి.ఎస్పీ. శ్రీనివాసరావు, సి.ఐ.నాగభూషణం, తహసిల్దార్ నారాయణరెడ్డిలు పరిశీలించారు.ఇప్పటికే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా ఉన్న అబ్దుల్లాపురం, వేల్పనూరు గ్రామాలతో పాటు రేగడగూడూరు గ్రామాన్ని కూడా అందులో చేర్చినట్లుగా అధికారులు తెలిపారు. పోలింగ్ సంధర్భంగా ఎలాంటి సమస్యలు, అంతరాయాలు కలుగకుండా తీసుకోవలసిన చర్యలపై నేడు పోలింగ్ స్టేషన్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. వీరి వెంట ఎస్.ఐ.వెంకటప్రసాద్, వి.ఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు కరువు పరిహారం ఇవ్వాలి



దేవనకొండ,డిసెంబరు 20,ప్రభాతవార్త : రైతులకు కరువు పరిహారం ఇవ్వాలని,ఉపాధి పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరేశఖర్,సిఐటియు మండల కార్యదర్శి అశోక్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాషా,రైతుసంఘం మండల నాయకులు శ్రీరాములు డిమాండ్ చేశారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘం,కౌలురైతు సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు బుధవారం మండల వ్యాప్తంగా కరువు పరిహారం,ఉపాధి పనులు కల్పించాలని రైతులను కరువు నుండి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి దేవనకొండ,వెలమకూరు,అలారుదిన్నె, తెర్నేకల్,పాలకుర్తి,బి సెంటర్,కరివేముల,జిల్లేడు బుడకల,కప్పట్రాళ్ల,మాచాపురం, నెల్లిబండ గ్రామ సచివాలయాల ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరువు వలన తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు పరిహారం చెల్లించాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని అలాగే అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల సచివాలయాల ఎదుట నిరసన వ్యక్తం చేసి అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు బజారి,యూసుఫ్,నాగేష్,పాండు,పరమేష్,కెపి రాముడు,గాజుల శ్రీనివాసులు, బడేసాబ్,కృష్ణ,రామాంజనేయులు,రామకృష్ణ,మహేష్,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారు జగన్‌కు బుద్దిని ప్రసాదించాలి..!

:- వేపాకుతో అమ్మవారు పూనకం వచ్చినట్లు అంగన్‌వాడీలు వినూత్న నిరసన



ఆలూరు,డిసెంబరు 20,ప్రభాతవార్త : అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఎం జగనన్నకు బుద్ధి ప్రసాదించు తల్లి అని బుధవారం ఆలూరులో అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో వేపాకుతో అమ్మవారు పూనకం వచ్చినట్లు వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి,అంగన్‌వాడి వర్కర్స్ ,హెల్పర్స్ యూనియన్ నాయకులు జయశ్రీ,బాలరంగమ్మలు మాట్లాడుతూ రాష్ట్రంలోని అంగన్‌వాడీలు 9రోజులుగా సమ్మె చేస్తూ నిరసన చేపడుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి తెలంగాణలో కంటే ఎక్కువ వేతనాలు పెంచుతానని,ఉద్యోగ భద్రత,అర్హులకు ప్రమోషన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్,పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని మాటిచ్చి మరిచారన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్‌లు ఇవ్వాలని,మినీ అంగన్‌వాడి కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీలో చేర్చాలని, వర్కర్లకు,హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని,ఐసిడిఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాశీం,అధ్యక్ష,కార్యదర్శులు బసవరాజు, రూపలత,సీనియర్ ఉపాధ్యాయురాలు మంజులలు మద్దతు తెలిపారు. సిఐటియు నాయకులు షాకీర్,కృష్ణ,అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి,లీలావతమ్మ, సరస్వతి,సుజాత, ప్రభావతి,పుష్పవతి,వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం..!



ఆదోని,డిసెంబరు 20,ప్రభాతవార్త : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత,జేసిఎస్ కన్వీనర్ ఫయాజ్,వైసిపి పట్టణ అధ్యక్షులు దేవాలు అన్నారు. బుధవారం పట్టణంలోని 36,38వ వార్డుల్లో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అవినీతిరహితంగా అందిస్తున్నారన్నారు. రైతులు,మహిళలు,చేనేత,రజక,నాయీబ్రాహ్మణులు, మౌజాన్లు అన్ని వర్గాల వారికి అండగా నిలిచారన్నారు. 36వ వార్డులో రూ.17,34,18,000లు,38వ వార్డులో 20కోట్ల50లక్షలు వివిధ రూపాల్లో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలందరు 2024ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిలను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సందీప్,ఎరుకుల లక్ష్మి,రామకృష్ణ, శంకర్,లోకేష్,తిక్కన్న,వీరాంజి,తాయన్న, ఫరూక్,రామాంజనేయులు, అన్నపూర్ణ,చిట్టెమ్మ,షారుక్,అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కారించకపోతే ఛలో విజయవాడ



నందికొట్కూరు,డిసెంబర్ 20,ప్రభాత వార్త: న్యాయమైన డిమాండ్లతో గత తొమ్మిది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వెంటనే పరిష్కారించకపోతే త్వరలో ఛలో విజయవాడ కార్యక్రమం చేపడుతామని ఏపి అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియూసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.లలితమ్మ తెలిపారు. ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబు, లలితమ్మ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి ఐసిడియస్ కార్యాలయం వరకు బిక్షాటన చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో ఉన్న లక్ష మంది అంగన్వాడీలు కనీస వేతన ం రూ.26వేలు, ఇతర సమస్యలు పరిష్కారించాలని నాలుగున్నర ఏళ్ళుగా శాంతియుతంగా ధర్నాలు, నిరసనలు చేశామని, ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను మాత్రమే మేము కోరుతున్నామని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను అధికారులు పక్కదారి పట్టించేందుకు చూస్తున్నారని, అలాకాకుండా కార్మికుల కోసం ప్రభుత్వంతో మాట్లాడాలని, హామీలు అమలు అయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు. అంగన్వాడీలకు జనసేన నాయకులు ఎన్.రవికుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుణ్యవతి,కమలమ్మ,సువర్ణ,కాత్యాయనీ, నాగేశ్వరమ్మ, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఎం.శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం

వైసిపి నియోజకవర్గ యువనాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి



ఆత్మకూరు డిసెంబర్20,ప్రభాతవార్త: పట్టణంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎథిక్స్ కమిటి చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు వైసిపి నియోజకవర్గ యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి బుదవారం పట్టణంలో పలు వార్డులలో సందర్శించి కిడ్నీ వ్యాదితో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఆర్థిక స్థోమత లేని పేదప్రజలకు మెరుగైన వైద్య చికిత్స కోసం సిఎం రిలిప్ పండ్ క్రింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. నియోజకవర్గంలో పేద ప్రజలకు అన్ని విదాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల కోసమే సేవలు అందించే విదంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. పట్టణంలో ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు భరోసా కల్పించేందుకు నేను ఉన్నానంటూ శిల్పా కార్తీక్‌రెడ్డి తనదైన శైలిలలో కొత్త తరహా రాజకీయాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వీరి వెంటా కౌన్సిలరు బోయ పార్వతి, సుల్తాన్, నాయకులు ఎన్ఎస్ రషీదు, ప్రముఖ న్యాయవాది సుధాకర్‌రెడ్డి, బండి మాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల సహాయంతో తెరిచిన అంగన్‌వాడీ కేంద్రాలు

చాగలమర్రి,డిసెంబర్20,ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రా లను సచివాలయంలో పనిచేస్తున్న మహిళ వెల్ఫేర్ సహాయకులతో 53 అంగన్‌వాడీ కేం ద్రాలను తెరవడం జరిగిందని మండల అభివృ ద్ధి అధికారి మహబూబ్ దౌలా తెలిపారు. బు ధవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న వర్కర్స్,హెల్పర్స్ గత తొమ్మిది రోజులుగా వారి సమస్యల సాధనకు విధులు బహిష్కరించి ధర్నా చేపట్టడంతో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం మండలంలోని 53 కేంద్రాలకు తాళాలు తీసుకుని సచివాలయ సిబ్బంది ద్వారా చిన్న పిల్లల కు,బాలింతలకు,గర్భవతులకు పౌష్ఠికాహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రా లను తెరవడం జరిగిందన్నారు.అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను యధావిధిగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం ఈ చర్యల్లో భాగంగా సచివాలయ వెల్ఫేర్,అసిస్టెంట్ మహిళా పోలీస్ సిబ్బందితో కేంద్రాలను స్థానిక ఎంపిడివో ,వీఆర్వో, వాలంటీర్లు,గ్రామ పెద్దల సమక్షంలో కేంద్రాలకు వేసిన తాళాలు పగలగొట్టి అందులో ఉన్న సామాగ్రిని పంచనామా చేసి కేంద్రాలను తెరిపించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని వీఆర్వోలతో వండించి పంపిణీ చేపట్టారు.చాగలమర్రిలోని మూడు కేంద్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని వండటానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఆ కేంద్రాలను తెరవలేదని ఎంపిడివో తెలిపారు.పౌష్ఠికాహారం, వైఎస్సార్ కిట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ,గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి ప్రసన్నలు సరఫరా చేశారు.

## సమస్యలు పరిష్కరించాలని వంటా-వార్పు



ఆస్పరి,డిసెంబరు 20,ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,ఆయాల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని సిఐ టియు,ఏఐటియుసి నాయ కులు హను మంతు, బాలకృష్ణ,విరుపాక్షి,కృష్ణమూ ర్తిలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక ఐసిడిఎస్ కార్యాల యం ముందు 9వ రోజు అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వంటా- వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్‌వాడీల సమ్మె 9రోజులుగా నిర్వహిస్తున్నా ఇంత వరకు ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన కోరికలను తక్షణమే తీర్చాలని,తెలంగాణ ప్రభుత్వం కన్నా రూ.1000లు అదనంగా ఇచ్చి సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జనసేన నాయకులు అరవిందు,హేమంత్ తదితరు అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం నాయకులు ఉరుకుందప్ప,రంగస్వామి,రవి,అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ నాయకురాళ్లు విజయలక్ష్మి,జ్యోతి, ప్రమీళమ్మ,విశ్వకుమారి,చిట్టెమ్మ,సరోజ తదితరులున్నారు.

## చంద్రన్న పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి



మద్దికెర,డిసెంబరు 20,ప్రభాతవార్త : తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి టౌన్ ప్రెసిడెంట్ గద్దం రామాంజనేయులు అన్నారు. బుధవారం మద్దికెరలోని సాయినగర్ కాలనీ నందు తెదేపా నాయకులు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రన్న పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కావున మరోమారు చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పరుచుకుందామన్నారు. హామీ ఇచ్చిందంటే అమలు పరిచేది ఒక తెదేపా పార్టీ మాత్రమేనని చంద్రన్న రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం తపిస్తూ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు తీసుకురావడానికే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ భాష,ఆవుల నాగరాజు, చంద్ర గిడ్డయ్య,టైలర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నగర పంచాయితీ అభివృద్ధి చేయడమే ధ్యేయం



గూడూరు,డిసెంబర్ 20, ప్రభాతవార్త : గూడూరు నగర పంచాయితీని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని నగర పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన కౌన్సిలర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర పంచాయితీలో చేపట్టుచున్న అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. పట్టణంలోని 19వ వార్డులో పడమర బిసి కాలనీలో దూదేకులకు కేటాయించిన కమిటీ హాల్ స్థలం నిర్మాణంకు సభ్యులు ఆమోదించారు. అదే విధంగా నగర పంచాయితీకి సంబంధించిన దుఖాణాలను పర్సేంటిజీ పెంచి గతంలో టెడండర్లు తీసుకున్న వారికి ఆమోదం తెలిపారు. గ్రామంలో ఎమైన సమస్యలు ఉంటే తమ వాటిని దృష్టికి తీసుకురావాలని వాటికి నిధులు వెంటనే మంజూరు చేసి పనులను ప్రారంభిస్తామని చైర్మన్ హామిచ్చారు. నగర పంచాయితీ ఉపాధ్యక్షులు అస్లాం,లక్ష్మన్న,వార్డు కౌన్సిలర్లు ఖలీల్,శకుంతల భాయ్,జ్యోతి,ఉరుకుందమ్మ,మౌనిక,కో ఆప్షన్ సభ్యులు మదరసా తదితరులు పాల్గొన్నారు.


**e-Procurement Notice**

**Nandikotkur Municipality, Old Bus stand, Nandikotkur, Telephone No 08513-280312., e-mail id: mc.nandikotkur@cdma.gov.in**

E-Tender :
Tender Notification No. 18-1 to 18-3/Development Works/NDKMPLTY/2023, Dt: 20/12/2023 of the Nandikotkur Municipality.

| | |
|---|---|
| Name of the grant | Special Grant |
| No. of works | 03 Works |
| Tender Document download Start Date | Date: 21.12.2023 Time: 11:00 A.M |
| Tender Document download end date and time | Date: 08.01.2024 Time: 03:00 P.M |
| Last date and time of receipt of Bids | Date: 08.01.2024 Time: 04:00 P.M |
| Date & Time for opening of Technical Bid | Date: 08.01.2024 Time: 05:00 P.M |

E-Tender Website: https://tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications/Communication: mc.nandikotkun@cdma.gov.in
Note: Any addendum/corrigendum/bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Contact: No's: 8333903567, 8333903566
Further details can be seen @e-procurement market place at. www.apeprocurement.gov.in.

Sd/-(P.Kishore)
Commissioner Nandikotkur Municipality

# అధికారులతో సమీక్షా సమావేశం



**పత్తికొండ, డిసెంబర్20, ప్రభాతవార్త:** పత్తికొండలోని స్థానిక గోపాలప్లాజాలో పత్తికొండ నియోజకవర్గంలోని అధికారులతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లా డుతూ ప్రతి నియోజకవర్గంలో అత్యవసరమైన మౌలికసదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, ప్రభుత్వ భవనాలు, దీర్ఘకాలిక కాలం నుండి పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఉపయోగపడే వసతుల ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారని అధికారులకు సూచించారు. కర్నూలు జిల్లాలోని 8 నియోజకవర్గాల పై సమీక్షా సమావేశం పత్తికొండలో పూర్తి చేశారు. పత్తికొండ నియోజకవర్గంలో కీలకమైనటువంటి రోడ్లు, ఆరోగ్య కేంద్రాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేశారు. వెల్దుర్తి రాములకోట వద్ద ఆర్అండ్‌బీ నిర్మించిన రహదారులు, వసతులు పూర్తి చేశారు. హోసూరు, మొలగవెల్లి రూ.7.20కోట్లతో రహదారిని నిర్మించారు. రూ.44కోట్లతో బేతంచెర్ల రామళ్లకోట రహదారి పూర్తిదశకు చేరిందన్నారు. రూ.5.70కోట్లతో పగిడిరాయి-కలచట్ల రోడ్డును నిర్మించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 30పడకలతో సామాజిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించామన్నారు. రూ.3కోట్లతో వెల్దుర్తి మండలంలోని క్రిష్ణగిరి రిజర్వాయర్ నుండి వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. రూ.30కోట్లతో గోవర్ధనగిరి, శ్రీరంగాపురం, ఎల్ కొట్టాల, గుంటేపల్లె, శభాష్‌పురం, చిన్నపోతుల, మద్దికెర వంటి చాలా గ్రామాలకు రహదారులను నిర్మించామన్నారు. పత్తికొండ పట్టణంలో రహదారుల విస్తీర్ణం, భూసేకరణ పనులు పూర్తి చేశామన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు నీటి సామర్థ్యాన్ని 4 నుండి 5టీఎంసీలకు పెంచారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గంలో చెరువులను నీటితో నింపి పొలాలకు నీరు అందించామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం గాజులదిన్నె ప్రాజెక్టు కెపాసిటి ఎందుకు పెంచలేదన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సృజన, ఎమ్మెల్యే శ్రీదేవి, ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దార్ విష్ణుప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రసా బసాగా సాగిన మండల సభ

- పోన్ ఎందుకు ఎత్తాలి ఏమి పని అంటున్న ఇంచార్జి ఎఈ
- నివ్వెర పోయిన మండల సభ్యులు,అధ్యక్షులు



**కోవెలకుంట్ల, డిశంబరు 20, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మండల సర్వసభ్యసమావేశము రసాబసాగా సాగింది. ఒక ఎఈ మరోకరు మండల కోఅప్షన్ మద్య వాడి వేడిగా సాగింది చర్చపూర్తి వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండల సర్వసభ్య సమావేశము యంపిపిప బీమిరెడ్డి రమాదేవి అధ్యక్షులు బుదవారము ఉదయము 11.30నిమిషాలకు నిర్వహించారు. సభ అరంభము కాగనే యంపిడిఓ సయ్యదున్నీసా అజెండా ప్రకారము సభను నడపుకుందామని కోరారు. ముందుకుగా విద్యుత్‌పై చర్చకు రాగా అయన ఎస్సిలు వాడటములో కరెంటును పొదుపు చేయాలిని ఎఈ రాంమోహన్‌కోరారు. అనంతరము వ్యవసాయంపై చర్చకుగా ఎఓ నిరంజన్ రబీలో సాగు చేసిన శనగ అంతా అవాజనకంగా లేదని అందుకే రైతులు ఈక్రాప్ నమోదు చేసుకోవాలని కోరారు అంది లేకుండా ప్రభుత్వం నుండి మీకు ఎలాంటి సహాయం అందదని తేల్చి చెప్పారు. అనంతరము గృహనిర్మాణముపై చర్చించుకుందామని యంపిడిఓ సయ్యదున్నీసా కోరగా సంబందిత ఇంచార్జి ఎఈ సుదర్శనరెడ్డి గృహనిర్మాణముపై వివరి చి సభ్యులకు ఏవైన అనుమానాలు ఉంటే అడుగాలని కోరగా వెంటనే మండల కోఅప్షన సభ్యులు దిల్కుబాష కలుగ చేసుకుని ఇళ్ల నిరా ్మణము చేసుకోవాలని మీరుకొందరికి చెప్పారు. తీరా వారు వెళ్లి తమ బార్యల మంగళసూత్రాలు తాకట్టు పెట్టి ఇంటి నిర్మాణము చేసి బిల్లులు ఇవ్వండి అంటు అఫీసుకు వెల్లిన అక్కడ మీకు ఇల్లు మంజూరు కాలేదని తేగేసి చెప్పారని వాపోయారు. అయితే అ రోజు ఈ ఎఈ గారే ఇళ్ల నిరా ్మణము చేసపుకోవాలని చెప్పారు. నేడు మంజూరు కాలేదని చెబుతున్నారని అంటు అవేషముగా మాట్లాడారు. మావద్దకు లబ్ధిదారులు వచ్చి మొరపెట్టుకుంటే మేము ఈయనకు పోన్ చేశామని ఎన్ని సార్లు చేసిన పోన్ లిప్టు చేయడము లేదని అన్నారు. దీనికి మీ పోన్ ఎందుకు ఎత్తాలి. అవసరము ఏముందని అన్నారు. దీనితో సభ ఒక్క సారిగా నివ్వెర పోయింది. బాద్యతయుతమైన ఎఈ ఉద్యోగము చేస్తున్న ప్రజాప్రతినిది పోన్ చేస్తే ఎందుకు ఎత్తాలి అనడముపై సభ ఒక్యసారిగాఅవాక్కు అయింది. అక్కడున్న సభ్యులు దయాసాస్‌పై ఉన్న యంపిపి, యంపిడిఓ, తహశీలుదారులు అందరు నివ్వెర పోయారు. దీనితో సభ వాడిగా వేడిగా సాగింది. ఇంతలో తహశీలుదారు పుష్పకుమారి ఇద్దరికి సర్ది చెప్పడము సద్దుమనిగింది. అనంతరము ఇతర శాఖలపై చర్చ కొనసాగింది. అనంతరము ఇటీవల ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీని 5లక్షల నుండి 25లక్షలకు పెంచిన పోస్టలను అవిస్కరించారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికై తేదేపా అధికారంలోకి రావాలి

- టీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్20, ప్రభాతవార్త:** ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలు వారి వారి వృత్తుల్లో లాభాలు గడించడంలేదని అలాగే అభివృద్ధి కూడా ఏమాత్రం జరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రా ష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలతోపాటు యువతకు ఉద్యోగావకాశాలు, రైతులకు పంట ఇన్‌పుట్ సబ్సిడీ, సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందించాలంటే అదే విధంగా మన రాష్ట్రం అప్పుల నుంచి బయటపడాలంటే అది తేదేపాతోనే సాధ్యమవుతుందని బీసీ ఇందిరారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక రంగరాజుపేటలో బీసీ ఇందిరారెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ మేరకు ఇంటింటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరించి దాని ప్రయోజనాలు తెలిపారు. ఈ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ అప్పుల్లో కూరుకుపోయిన మన ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వృత్తులు అభివృద్ధి చెందాలంటే తేదేపా అధికారంలోకి రావాలని తేదేపా ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరించారు. కావునా రానున్న 2024 ఎన్నికల్లో తేదేపాకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు, లాయర్ నాగేంద్రారెడ్డి, యనకండ్ల ఖాదర్, బచ్చు భాస్కర్, ఇస్మాయిల్‌ఖాన్, బొబ్బల మహేశ్వరరెడ్డి, అహ్మద్ ఉసేన్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈసీ నిబంధనల మేరకు అర్జీలు పరిష్కరించండి



**కర్నూలు, డిసెంబరు 20, ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులను (ఫామ్స్) పరిష్కరించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు, ఏపీఎంఎస్ఐడిసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి బిఎల్ఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికలకు సంబంధించిన ఫామ్స్ ను ఓటర్ల జాబితా పరిశీలకులు, ఏపిఎంఎస్ఐడిసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డిపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కర్నూలు జిల్లా రెండవ పర్యటనలో భాగంగా పత్తికొండ, ఆలూరు, కోడుమూరు, పాణ్యం, మంత్రాలయం నియోజకవర్గాలకు సంబంధించిన ఫారం 6, 7, 8 లను పరిశీలించారు. సంబంధిత ఫారంలో వాటికి సంబంధించి డాక్యుమెంట్లు ఉన్నాయా లేదా ? సంతకాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఒకవేళ మరణించి ఉంటే మరణ ధృవీకరణ పత్రం ఉందా ? పంచనామా ఉందా ? ఉంటే దానికి సంబంధించిన చిరునామాలు ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం దరఖాస్తులను (ఫామ్స్) పరిష్కరించాలని, డాక్యుమెంటేషన్ పక్కాగా నిర్వహించడంతోపాటు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఓటర్ల జాబితా పరిశీలకులు బిఎల్ఓలను ఆదేశించారు. అదేవిధంగా ఎపిక్ కార్డ్స్ ప్రింటింగ్ ను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సదరు విషయాన్ని కూడా కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఓటర్ల జాబితా పరిశీలకులు ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, డిఆర్ఓ మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి నాణ్యమైన వైద్యసేవలు

-అర్హులైన లబ్దిదారులు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ



**నంద్యాల క్రైం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** పేదలందరికి నాణ్యమైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టనటువంటి ఆరోగ్యశ్రీ వైద్యసేవలు జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని 36వ వార్డు కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వార్డులో మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారులకు వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం అమలులో మరోమైలురాయికి చేరుకుందని పేర్కొన్నారు. విద్య, వైద్యరంగంపై ప్రత్యే క దృష్టిసారించి అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.25 లక్షల వరకు వైద్యచికిత్సలు అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వైద్యసిబ్బందిని అన్నిరకాల వైద్యసేవలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ఇటువంటి సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలకాలని 2024 ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోపన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను నట్టేట ముంచిన ముఖ్యమంత్రి..

:-ఒంటి కాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేసిన అంగన్‌వాడీలు..



**కోసిగి, డిసెంబరు 20, ప్రభాతవార్త :** కోసిగిలోని స్థానిక బస్టాండ్ నందు అంగన్‌వాడీలు ఒంటి కాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేసారు.. గత 9 రోజులుగా చేస్తున్న అంగన్‌వాడీ సమ్మెకు ప్రభుత్వం దిగిరాక పోవడంతో సిఐటియు నాయకులు రాముడు, వీరేష్, హెప్సి బారాణి, లూసమ్మ, వరలక్ష్మిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాజ్యుటీ ఇవ్వాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు.. అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని, 300 జనాభ దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్చాలన్నారు.. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇచ్చి అంగన్‌వాడీ విద్యను బలోపేతం చేయాలన్నారు.. పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు.. అనంతరం భారీ ర్యాలీని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు..

## సంక్షేమ రాజ్యం సృష్టికర్త..

-తెదేపా నాయకులది తప్పుడు ప్రచారాలు

-ఎమ్మెల్యే శిల్పా రవి



**నంద్యాల క్రైం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం సృష్టికర్తగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 37 వార్డు నందమూరినగర్‌లో 196వ రోజు కౌన్సిలర్ షంషాద్ వార్డు ఇంచార్జీ యూసుఫ్ అధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రప్రదంగా వైసీపీ నాయకులు ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలికి పూలమాల వర్షం కురింపించారు. గడప గడపకు వెళ్ళి సంక్షేమ కరపత్రాలను ఆయన అందజేసి వివరించారు. నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో జరిగిన అభివృద్ధి కంటే ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు అభివృద్ధి లేదంటూ తప్పుడు ప్రచారాలు చేయడం సరైంది కాదని ఎన్ని కుయుక్తులు చేసినా ప్రజలను మోసం చేయలేరన్నారు. టిడిపి నాయకులు ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తుకు వస్తారు. అటుతరువాత వారిని గాలికి వదిలేస్తారని కష్టాలు ఉన్నప్పుడు ఏ ఒక్కరు అదుకునే నాథుడు కరువయ్యారని తెలిపారు. తప్పుడు హామిలను గుప్పిస్తు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, కమిషనరు రవిచంద్రారెడ్డి, అపోడైరెక్టరు సుబ్బరాయుడు, జాకీర్ ఉశేన్, టివి రమణ, ఆటో నగర్ ప్రసిడెంట్ జాకీర్, బసవేశ్వర్‌రెడ్డి, నాయకులు అస్లాం, మాలిక్, వశిం ఖాన్, సర్దార్, లింగమయ్య, కుమార్, కౌన్సిలర్ కలాం బాష, కో-అప్షన్ సభ్యులు సలాముల్లా, పార్థుడు, గన్నీకరీమ్, అమీర్, చింపింగ్ బ్రదర్స్, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అంబటి రవికుమార్‌రెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అంబటి రవికుమార్‌రెడ్డి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి బొకే అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గానికి రాష్ట్రం, జిల్లాలోని వైసీపీ అనుబంధ విభాగాల్లో పెద్దపీట వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బనగానపల్లె నియోజకవర్గానికి ఒక గుర్తింపు ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా బనగానపల్లె నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా వైసీపీ గెలుపుకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు శ్రీకాంత్, బనగానపల్లె నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు బత్తుల గంగ మల్లేష్, కాంత్‌రెడ్డి, మహేష్, సుదర్శన్‌రెడ్డి, అత్తార్ అఖిల్ హుస్సేన్‌లతోపాటు వైసీపీ యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆశాజ్యోతి సీఎం జగనన్న



**బనగానపల్లె, డిసెంబర్20, ప్రభాతవార్త:** ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పసుపల గ్రామంలో సన్నల జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎంగా జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సన్నల జనార్ధన్‌రెడ్డి గ్రామంలోని ప్రజలకు ఏయే సంక్షేమ పథకాల ద్వారా ఎంత మొత్తం అందింది అనే వివరాలను తెలియజేసే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెలుతూ సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ హెల్త్‌కార్డులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా సన్నల జనార్ధన్‌రెడ్డి, ఎంపిపి మానసవీణలు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజల ముగింటకు తెచ్చారన్నారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలను అందించారని వారన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి నాడునేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, సీసీరోడ్లు, డ్రైనేజీ వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని వారన్నారు. పేద ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీ జగనన్న సీఎం కావాలని వారన్నారు. ప్రజలంతా జగనన్నతోనే ఉన్నారని వారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ మళ్లీ సీఎం కావడం ఖాయమని వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని ఎలా ముందుకు ఎలా తీసుకువెళ్లాలనే అంశం మీద వాలంటీర్లకు, గృహసార థులకు మరియు కార్యకర్తలకు వారు దిశానిర్దేశం చేశారు. అనంతరం గ్రామ సచివాలయం నందు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సచివాలయ అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు ఎక్కడ ?

-అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను తీర్చకుండా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం ఎంతవరకు సమంజసం

- పాదయాత్రలో అంగన్‌వాడీ కార్యకర్తలు నా అక్కచెల్లెమ్మలతో సమానమని నేడు మరచిపోయావా జగన్



**బనగానపల్లెరూరల్, డిసెంబర్20, ప్రభాతవార్త:** నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పేరుతో పాదయాత్రను నిర్వహించి ఆ పాదయాత్రలో అంగన్‌వాడీ కార్యకర్తలకు అనేకమైన హామీలను ఇచ్చారని నేడు ఆ హామీలు ఎక్కడున్నాయని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఈ వైకాపా ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలు వారి సమస్యల పరిష్కారం కొరకు రోడ్ల పైకి వస్తే వారి సమస్యలను తీర్చకపోగా అంగన్‌వాడీ కేంద్రాల పై దాడులు చేస్తూ తాళాలు పగలగొట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. అలాగే నాడు పాదయాత్రలో ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త నా అక్కచెల్లెమ్మలతో సమానమన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం వచ్చిన తరువాత ఆ విషయాన్ని మరచిపోయారన్నారు. బనగానపల్లె పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వారి సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరసన సమ్మె బుధవారానికి 9వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగానే వారు భిక్షాటన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ మేరకు భిక్షాటన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఇంటికి వెళ్లడంతో ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రా ష్ట్రంలో ఎక్కడా కూడా మహిళలకు రక్షణలేకుండా పోయిందన్నారు. అదే విధంగా నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అనేకమైన అమలుకాని హామీలు ఇవ్వడం జరిగిందని నేడు అధికారంలోకి వచ్చాక వాటన్నింటిని అమలు చేయడంలో విఫలమయ్యారని కొన్ని హామీలను గాలికి వదిలేశారన్నారు. అలాగే రాబోయేది పేదల ప్రభుత్వమని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ సమస్యలన్ని నారా చంద్రబాబు నాయుడు తీరుస్తారని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సిఎం జగన్

:-ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతులందరికీ రైతు బాంధవుడిగా సిఎం జగన్ మారాడని మంత్రాలయం ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని 52-బసాపురం మజారా గ్రామమైన దిబ్బనదొడ్డి గ్రామానికి చెందిన బోయ పెద్ద హనుమంతు అనే రైతు గతసెప్టెంబర్ నెలలో అప్పులబాధ తాళలేక క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు కుటుంబాన్ని అదుకునే నిమిత్తం ప్రభుత్వం రూ.7 లక్షలు మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ చెక్కును రైతు నామినీ శాంతమ్మకు ఎంఎల్ఏ చేతుల మీదుగా అ ందజేశారు. ఎ ంఎల్ఏకు, సిఎం జగన్‌కు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామని రైతు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, వ్యవసాయాధికారి గణేష్, విఏఏ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు తనిఖీ



**దేవనకొండ, డిసెంబరు 20, ప్రభాతవార్త :** కరివేముల, వెలమకూరు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు కూడా గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే హార్టికల్చర్, చీని తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పద్మావతి, ఏపిఓ కృష్ణమూర్తి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## పగిడ్యాలలో అస్వస్థతకు గురైన అంగన్వాడి కార్యకర్త



**పగిడ్యాల, డిశంబరు 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలో ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పురవీదులలో భిక్షాటనచేపట్టారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం చేరుకుంటున్న నేపథ్యంలో పడమర ప్రాతకోట అంగన్వాడి వర్కర్ అనురాధ అస్వస్థతకు గురికావడంతో ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కుర్షిద్‌బీ, రాములమ్మ హుటాహుటీన స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి జ్వరం వల్ల అస్వస్థతకు గురికావడంజరిగిందనీ భయాందోళన చెందవలసిన అవసరంలేదనీ తేల్చిచెప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం



**కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 20, ప్రభాతవార్త:** పార్లమెంటు భద్రత వైఫల్యాలపై ప్రశ్నించిన విపక్ష 141 మంది ఎంపీలను బహిష్కరించడం బిజెపి నియంతృత్వ వైఖరికి నిదర్శనమని ఎస్‌డిపిఐ పార్టీ నాయకులు విమర్శించారు. భద్రతా వైఫల్యంపై బాధ్యత వహిస్తు కేంద్ర హోమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఎస్‌డిపిఐ జిల్లా కార్యదర్శి వకిల్ అహమ్మద్ నగర కమిటీ అధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో డిమాండ్ చేశారు. కమిటీ సభ్యులు చాంద్‌బాషా, విరసం నేత పినకాపాణి, కాంగ్రెస్ నాయకులు మాలిక్ మాట్లాడుతూ విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు అష్వాక్ హుసేన్, సభ్యులు జలీల్, ఇంతియాజ్, ఖాదర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఆర్థికమంత్రికి సిపిఐ వినతిపత్రం

**వెల్దుర్తి, డిసెంబర్20, ప్రభాతవార్త :** మండలంలోని సమస్యలపై వెల్దుర్తి పర్యటనకు బుధవారం వచ్చిన ఆర్థికశాఖామంత్రికి సిపిఐ మండల కార్యదర్శి క్రిష్ణ ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, అంగన్‌వాడీల సంఘం నాయకులు చాందినీ, వరలక్ష్మీలు సైతం రాష్ట్రవ్యాప్తంగా ఎదుర్కొంటున్న తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలకు స్వంత స్థలం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కరువు సహాయక చర్యలు చేపట్టాలి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటుచేయాలని వినతిపత్రంలో కోరామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, చిన్నమాదులు, చిలిపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.